

# ఎంపైర్ డ్రెస్

*మా దశలవారీ టుటోరియల్ ని అనుసరించి మీరూ ఒక స్టైలిష్ ఎంపైర్ డ్రెస్ ని తయారుచేసుకోండి.*



**కావాల్సిన మెటీరియల్**

డ్రెస్ కి 60 అంగుళాల వెడల్పు ఉన్న ఫ్యాబ్రిక్ మూడు మీటర్లు ఎంపైర్ డ్రెస్ కి కావాల్సిన టెంప్లేట్ ని మీరు మా వెబ్ సైడ్ www.ushasew.com నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చు.
చాక్ పీస్
కత్తెర
బీడెడ్ పిన్నులు
స్కేల్
కొలత టేప్
మ్యాచింగ్ దారం
8" కన్సీల్డ్ జిప్పర్
ఉషా జనోమ్ జిప్పర్ ఫూట్
ఉష జనోమ్ గేదరింగ్ ఫూట్
మీకు నచ్చిన అలంకరణ లేస్ 5 మీటర్లు
ఉషా జనోమ్ పైపింగ్ ఫూట్




మీరు ఈ టుటోరియల్ లో టెంప్లేట్ ప్రకారం ఫ్యాబ్రిక్ ని కట్ చేసుకోవటం ఎలాగో నేర్చుకుంటారు. మనం అప్పర్ టోర్సో పీసెస్ ని సిద్ధం చేసి, ఫ్రంట్ ఇంకా బ్యాక్ పీసెస్ ని కలిపి జాయిన్ చేస్తాం, నెక్ లైన్ ని ఫినిష్ చేస్తాం, స్లీవ్స్ ని ఎటాచ్ చేస్తాం, స్కర్ట్ భాగాన్ని సిద్ధం చేస్తాం, సైడ్ సీమ్స్ ని కుడతాం, జిప్పర్ ని ఎటాచ్ చేస్తాం, స్లీవ్స్ కి బాటమ్ కి లేస్ ని ఎటాచ్ చేస్తాం.

## స్టెప్ 1: టెంప్లేట్ మార్కింగ్ ఇంకా ఫ్యాబ్రిక్ కటింగ్





ఫ్యాబ్రిక్ ని పూర్తిగా తెరవండి. బాటమ్ నుంచి పొడవు ప్రకారం మడవండి, ఆ తర్వాత ఈ టుటోరియల్ లో చూపిస్తున్నట్టు టాప్ నుంచి మడవండి. ఇది ఫ్యాబ్రిక్ రాంగ్ సైడ్, ఇది ఫ్యాబ్రిక్ రైట్ సైడ్.

ఇక్కడ చూపిస్తున్నట్టుగా ఫ్రంట్ టెంప్లేట్ ని ఫ్యాబ్రిక్ బాటమ్ హాఫ్ మీద పెట్టాలి. ఫ్యాబ్రిక్ కి టెంప్లేట్ కి కలిపి పిన్ పెట్టాలి. ఆ పిన్ను ఫ్యాబ్రిక్ అన్ని పొరలగుండా వెళ్ళేలా చూసుకోవాలి. మీరు ఇక్కడ చూస్తున్నట్టుగా ఫ్రంట్ టెంప్లేట్ ని ఫ్యాబ్రిక్ మడత మీద పెట్టుకోవాలి.





ఇప్పుడు ఒక చాక్ పీస్ తీసుకుని మొత్తం టెంప్లేట్ ని ట్రేస్ చేసుకోవాలి. కర్వ్స్ దగ్గర కొంచెం జాగ్రత్తగా ఉండాలి. చేయి ఆడకుండా ఉండటం ముఖ్యం. మొత్తం టెంప్లేట్ ని ట్రేస్ చేయటం అయిపోతే, దాన్ని తీసేయండి. టెంప్లేట్ ని పక్కన పెట్టి ఫ్యాబ్రిక్ కి మళ్ళీ పిన్నులు పెట్టుకోవాలి, అప్పుడు కట్ చేసేటప్పుడు అవి కదలకుండా ఉంటాయి. ట్రేస్ చేసిన లైన్ మీద జాగ్రత్తగా కట్ చేయాలి, మళ్ళీ వంపుల దగ్గర జాగ్రత్తగా ఉండాలి, ఫ్రంట్ ఫ్యాబ్రిక్ పీస్ సరిగ్గా వచ్చేలా కట్ చేసుకోవాలి. ఇప్పుడు ఫ్రంట్ పీస్ ని తీసి పక్కన పెట్టుకోవాలి.





ఇప్పుడు ఫ్యాబ్రిక్ టాప్ ఫోల్డ్ మీద బ్యాక్ టెంప్లేట్ ని పెట్టాలి, ఇక్కడ చూపిస్తున్నట్టుగా దాన్ని సరిగ్గా మడత మీదే పెట్టాలి.





ఇందాక ఫ్రంట్ టెంప్లేట్ కి చేసిన అదే ప్రక్రియని రిపీట్ చేయాలి. పిన్ ... ట్రేస్.. తర్వాత కట్. అలాగే బ్యాక్ పీస్ ని పక్కన పెట్టుకోండి.









ఇప్పుడు మనం స్కర్ట్ కట్ చేసుకుందాం. ఫ్యాబ్రిక్ ని ఓపెన్ చేసి, దాన్ని మళ్ళీ ఇక్కడ చూపిస్తున్నట్టు సగానికి మడుచుకోవాలి. ఫ్యాబ్రిక్ ఇంకా రైట్ సైడ్ ఫేసింగ్ రైట్ లోనే ఉంది. ఒక స్కేల్ తీసుకుని ఫ్యాబ్రిక్ విత్ అంతటినీ బారుగీత మార్క్ చేసుకోవాలి. బారు గీత నుంచి 28” కొలుచుకుని మార్క్ చేసుకోవాలి. రెగ్యులర్ ఇంటర్వెల్స్ మీద 28” మార్క్ చేసుకోవాలి, అది మనం బారు గీత గీయటానికి సహాయపడుతుంది. ఇప్పుడు స్కేల్ తో బారు గీతని గీసుకోవాలి. అ గీతల మీద కట్ చేసుకోవాలి. కట్ చేసేటప్పుడు ఫ్యాబ్రిక్ రెండు పొరలు కట్ అయ్యేలా చూసుకోవాలి. స్కర్ట్ కి మనకి రెండు పీసెస్ కావాలి, అందుకని ఇదే విధంగా ఇంకో పీస్ ని కట్ చేసుకుందాం.


ఇప్పుడు, స్లీవ్స్ విషయానికొద్దాం. మిగిలిన ఫ్యాబ్రిక్ ని తీసుకుని, దాని మీద స్లీవ్ టెంప్లేట్ ని పెట్టాలి. ఫ్యాబ్రిక్ కి టెంప్లేట్ కి పిన్ పెట్టుకోవాలి. పిన్నులు ఫ్యాబ్రిక్ రెండు పొరలకి గుచ్చుకునేలా చూసుకోవాలి. ఇప్పుడు ఒక చాక్ పీస్ తో ఫ్యాబ్రిక్ మీద టెంప్లేట్ అవుట్ లైన్ ని గీసుకుందాం. ఇక టెంప్లేట్ ని తీసేద్దాం. టెంప్లేట్ ని పక్కన పెట్టండి. అవసరమైతే, కట్ చేసేటప్పుడు ఫ్యాబ్రిక్ కదలకుండా ఉండటానికి మళ్ళీ పిన్నులు పెట్టుకోండి. మార్క్ చేసిన గీతల మీద కట్ చేయండి. ఈ కటింగ్ చాలా ముఖ్యం, చక్కగా కట్ చేస్తే డిజైన్ అందంగా వస్తుంది, తప్పు జరిగితే పాడైపోతుంది.





నెక్ లైన్ కి మనకి బియాస్ స్ట్రిప్ కావాలి. మిగిలిన ఫ్యాబ్రిక్ ని తీసుకోండి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా ఒక స్కేల్ తీసుకుని దాన్ని 45 డిగ్రీల కోణంలో పెట్టండి. చాక్ పీస్ తో బారు గీత గీయండి. ఇప్పుడు గీసిన గీత నుండి 1 ½” కొలిచి, ఆ పాయింట్ మార్క్ చేసుకోండి. ఫ్యాబ్రిక్ మీద అక్కడక్కడ 1 ½” మార్కులు పెట్టుకోండి, అవి బారు గీత గీయటానికి మనకి ఉపయోగపడతాయి. గీసిన తర్వాత, ఒక స్కేల్ తీసుకుని, మార్క్ చేసిన పాయింట్స్ ని కలిపేలాగా గీత గీసుకోవాలి. కత్తెర తీసుకుని పట్టీని కట్ చేసుకోవాలి. మనకి ఒక్క పట్టీనే కావాలి, కాబట్టి మనం ఫ్యాబ్రిక్ పైపొరని మాత్రమే కట్ చేసుకుంటున్నాం.




















## స్టెప్ 2 : అప్పర్ టోర్సో పీసెస్ ని సిద్ధం చేయటం

ఫ్రంట్ ఇంకా బ్యాక్ ముక్కలకి మనకి డార్ట్స్ కావాలి. అందుకని ఫ్రంట్ పీస్ ని తీసుకుని దాన్ని ఓపెన్ చేయండి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా ఫ్రంట్ టెంప్లేట్ ని ఫ్రంట్ పీస్ రైట్ సైడ్ మీద పెట్టాలి. ఇక్కడ టెంప్లేట్ ని చూస్తున్నట్టుగానే, దీనికి బాటమ్ లో రెండు నక్కులు పెట్టాలి, ఒక పాయింట్ పైన నొక్కులు పెట్టాలి. మొత్తం మూడు పాయింట్స్ ని మార్క్ చేసుకోవాలి. ఇప్పుడు టెంప్లేట్ ని తిప్పి, ఎడమవైపు పెట్టాలి, మళ్ళీ ఈ మూడు పాయింట్ ని మార్క్ చేసుకోవాలి. టెంప్లేట్ ని తీసేయండి. ఒక స్కేల్ ఇంకా చాక్ పీస్ సహాయంతో రెండు నక్కులను సెంటర్ పాయింట్ లో జాయిన్ చేయాలి. ఇలాగే ఇంకోవైపు మీద కూడా ఈ పాయింట్స్ ని జాయిన్ చేసుకోవాలి. మనం డార్ట్ పెట్టుకోవటానికి ఈ మార్కులు ఉపయోగపడతాయి. కాసేపట్లో, అదెలా చేయాలో చూద్దాం. ఇదే విధంగా ఇప్పుడు మనం బ్యాక్ పీస్ కి కూడా రిపీట్ చేయాలి. బ్యాక్ టెంప్లేట్ ని ఇక్కడ చూపిస్తున్నట్టు ఫ్యాబ్రిక్ మీద పెట్టాలి. పాయింట్ ని మార్క్ చేయాలి. టెంప్లేట్ ని ఇంకోవైపు కి తిప్పి మళ్ళీ మార్క్ చేసుకోవాలి. మార్కింగ్ అయ్యాక, పాయింట్స్ ని జాయిన్ చేసుకోవాలి.

మొత్తానికి ఇప్పుడు కుట్టే సమయం వచ్చింది. రెండు పీసెస్ ని మీ ఉషా జనోమ్ డ్రీమ్ మేకర్ 120 కుట్టు మెషిన్ దగ్గరకు తీసుకువెళ్ళండి. ముందు మనం ఫ్రంట్ పీస్ తో మొదలుపెడదాం. రెండు నక్కులను జాయిన్ చేసి, పై పాయింట్ మీద పించ్ చేయండి. ఇప్పుడు మనం ఈ గీత మీద కుట్టాలి. ప్రెస్సర్ ఫూట్ కింద ఫ్యాబ్రిక్ ని పెట్టి అడ్జస్ట్ చేసుకోవాలి. కుట్టుమెషిన్ ని బారు కుట్టుకి సెట్ చేసుకోవాలి, స్టిచ్ లెంగ్త్ ని 2.6 కి సెట్ చేసుకోవాలి, ఇక కుట్టటం మొదలుపెట్టండి. మొదట్లో రివర్స్ కుట్లు వేయాలి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా పాయింట్ నుంచి నక్కు వరకు కుట్టాలి. అలాగే చివర్లో రివర్స్ కుట్లు వేయాలి. దారాన్ని కట్ చేసుకోండి. ఇప్పుడు మనం ఫ్రంట్ పీస్ మీద ఒక డార్ట్ ని కుట్టేసాం. ఇదే విధంగా ఇంకో డార్ట్ కి రిపీట్ చేసుకోవాలి. ఫ్రంట్ పీస్ డార్ట్స్ సిద్ధమైపోయాయి.

ఇప్పుడు బ్యాక్ పీస్ ని కుట్టుకుందాం. ఫ్రంట్ పీస్ లాగే మనం నక్కులను జాయిన్ చేసుకుని ఎడమవైపు, కుడివైపు రెండిటికీ గీత మీద కుట్టాలి. డార్ట్స్ ఈ విధంగా ఉండాలి.

## స్టెప్ 3, షోల్డర్ ని కుట్టటం ద్వారా ఫ్రంట్ ఇంకా బ్యాక్ పీసెస్ ని జాయిన్ చేసుకోవటం.

ఇక్కడ చూపిస్తున్నట్టుగా బ్యాక్ పీస్ ని ఫ్రంట్ పీస్ మీద పెట్టాలి. రైట్ సైడ్ ఫేసింగ్ రైట్ సైడ్ లో ఉండాలి. షోల్డర్స్ ని సరిగ్గా మ్యాచ్ చేసుకుని వాటికి పిన్ పెట్టాలి. ఇప్పుడు మనం పిన్ పెట్టుకున్న షోల్డర్స్ ని కుట్టాలి.

ఫ్యాబ్రిక్ ని మీ కుట్టు మెషిన్ దగ్గరకు తీసుకువెళ్లండి. పిన్నులు పెట్టిన షోల్డర్ ని ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టి కుట్టటం మొదలుపెట్టాలి. మొదట్లోనూ, చివర్లోనూ రివర్స్ కుట్లు వేసుకోవాలి. చిన్న కుట్టు అయినా సరే దానికి కూడా రివర్స్ కుట్లు వేయాలి, అప్పుడే ఫ్యాబ్రిక్ గట్టిగా ఉంటుంది. దారాన్ని కట్ చేసుకుని, ఇదే విధంగా ఇంకో షోల్డర్ కి రిపీట్ చేయాలి. షోల్డర్ కుట్టు ఈ విధంగా ఉండాలి.














## స్టెప్ 4: నెక్ లైన్ ఫినిషింగ్.


ఇక్కడ చూపిస్తున్నట్టుగా ఫ్యాబ్రిక్ ని ఓపెన్ చెయ్యండి. ఇప్పుడు మనం బియాస్ స్టిప్ ని నెక్ లైన్ కి ఎటాచ్ చేయటం ద్వారా నైక్ లైన్ ని పూర్తి చేస్తాం. ఇక కుట్టటం మొదలుపెడదాం. బియాస్ స్టిప్ ని సగానికి మడవండి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా  మడిచిన బియాస్ స్ట్రిప్ ని నెక్ లైన్ రైట్ సైడ్ మీద పెట్టాలి. మొదట్లో మనం దాదాపు ఒక అంగుళం బియాస్ స్టిప్ ని వదిలేయాలి. ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టి బియాస్ స్టిప్ ని అడ్జస్ట్ చేసుకుని, షోల్డర్ లైన్ దగ్గర్నుంచి కుట్టటం మొదలుపెట్టండి. కుట్టేటప్పుడు జాగ్రత్తగా కుట్టాలి. కుట్టేటప్పుడు ఆపుతూ నెక్ లైన్ అంతా బియాస్ స్టిప్ ని సరిచేసుకుంటూ కుట్టుకోవాలి. మొత్తం నెక్ లైన్ ని కుట్టండి. చివరికి వచ్చేసరికి ఆపేయండి. మొదట్లో మనం బియాస్ స్టిప్ ని వదిలేసాం గుర్తుందికదా, ఒక కత్తెర తీసుకుని అరంగుళం ఉంది మిగిలిన ఫ్యాబ్రిక్ ని కత్తిరించేయండి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా మిగిలిన స్టిప్ ని మడిచి, బియాస్ స్టిప్ ఇంకో చివరిని ఈ మడత మీద పెట్టి కుట్టాలి. చివరికి వచ్చినప్పుడు ఆపి, దారాన్ని కట్ చేసుకోవాలి. చివర్లో మిగిలిన బియాస్ స్టిప్ ముక్కని ఒక కత్తెర తీసుకుని కత్తిరించేసేయండి. కుట్లు ఈ విధంగా ఉండాలి. ఇప్పుడు ఇక్కడ చూపిస్తున్నట్టుగా మనం అంచుకి నక్కులు పెట్టుకోవాలి. నక్కులు పెడితే ఎంపైర్ డ్రెస్ వేసుకున్నప్పుడు నెక్ లైన్ సౌకర్యంగా అమరుతుంది. ఇక్కడ చూపిస్తున్నట్టుగా ఇప్పుడు బియాస్ స్ట్రిప్ ని మడుచుకోవాలి.

మడత స్థిరంగా ఉండటానికి బియాస్ స్టిప్ మీద కూడా అంచు కుట్టు వేయాలి. ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టి అలైన్ చేసి కుట్టటం మొదలుపెట్టండి. మళ్ళీ నెక్ లైన్ మొత్తం కుట్టాలి. కుడుతుండగానే మడతని సరిచేసుకుంటూ ఉండాలి. దారాన్ని కట్ చేసుకోండి.

ఇప్పుడు మనం బియాస్ స్టిప్ ని రాంగ్ సైడ్ మీద మడిచి, అంటే అది ఇక్కడ చూపిస్తున్నట్టుగా డ్రెస్ లోపలికి వెళ్తుంది, ఇప్పుడు అంచు మీద కుట్టాలి. ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టి ఫ్యాబ్రిక్ ని అడ్జస్ట్ చేసుకోండి. నెక్ లైన్ అంతా మడత సరిగ్గా ఉండేలా చూసుకోవాలి. దారం ఏమైనా మిగిలితే కట్ చేసుకోండి. అయిపోయింది. మనకి చక్కని నెక్ లైన్ తయారైంది. ఫినిష్ అయ్యాక ఇది ఈ విధంగా ఉండాలి.





## స్టెప్ 5: స్లీవ్స్ ని ఫినిష్ చేయటం ఇంకా స్లీవ్ హెమ్ ని ఫినిష్ చేయటం.


మళ్ళీ ఫ్యాబ్రిక్ ని ఓపెన్ చేయండి. మన స్లీవ్ పీస్ ని తీసుకోండి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా స్లీవ్ పీస్ ని సగానికి మడిచి పైన ఒక నక్కు పెట్టండి. ఒక స్లీవ్ పీస్ తీసుకుని షోల్డర్ కుట్టుకి నక్కు మ్యాచ్ చేసుకోవాలి. స్టిచ్ లైన్ ని, నక్కు ని అలైన్ చేసుకుని, ఇక్కడ చూపిస్తున్నట్టుగా స్లీవ్ రైట్ సైడ్ రైట్ సైడ్ ఫేసింగ్ ఉండేలా పెట్టి పిన్ను పెట్టుకోవాలి. ఆర్మ్ హోల్ మొత్తం పిన్నులు పెట్టుకోవాలి. ఇదే స్టెప్ ని ఇలాగే ఇంకోవైపుకి రిపీట్ చేసుకోవాలి. మనం ఆర్మ్ హోల్ ని కుట్టబోతున్నాం, అలాగే స్లీవ్ కి హెమ్మింగ్ కూడా చేస్తాం.




పిన్నులు పెట్టిన ఫ్యాబ్రిక్ ని ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టండి. నెమ్మదిగా కుట్టటం మొదలుపెట్టండి. కుడుతుండగానే పిన్నులు తీసేసుకోవాలి. కుట్టటం అయ్యాక, దారాన్ని కట్ చేసుకోండి. స్లీవ్స్ ఈ విధంగా ఉండాలి. ఇదే విధంగా ఇంకో స్లీవ్ ని కుట్టుకోవాలి. ఇప్పుడు స్లీవ్ హెమ్మింగ్ విషయానికొద్దాం.







ఇక్కడ చూపిస్తున్నట్టుగా ఫ్యాబ్రిక్ ని అరంగుళం చొప్పున రెండుసార్లు మడవాలి. మడిచిన ఫ్యాబ్రిక్ ని ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టి ఒకచివరి నుంచి మరొక చివరి వరకు కుట్టటం మొదలుపెట్టాలి. మధ్యలో ఆపి, మనకి చక్కటి స్లీవ్ హెమ్ వచ్చేలా ఫ్యాబ్రిక్ ని మడుచుకుంటూ ఉండాలి. హెమ్ చేసిన స్లీవ్ ఇదిగో ఈ విధంగా ఉండాలి. ఇదే విధంగా మనం రెండో స్లీవ్ కి కూడా హెమ్ చేసుకుందాం. ఇప్పుడు మనం స్లీవ్ ని తగిలించి దానికి హెమ్ చేసుకోవాలి.






## స్టెప్ 6: స్కర్ట్ పోర్షన్ ని సిద్ధం చేసుకోవటం




ఇప్పుడు మనం స్కర్ట్ పోర్షన్ మీద పని చేద్దాం. మన దగ్గర స్కర్ట్ కోసం రెండు ఫ్యాబ్రిక్ పీసెస్ రెడీగా ఉన్నాయి. ఫ్యాబ్రిక్ ని ఓపెన్ చెయ్యండి. ఫ్యాబ్రిక్ ని టాప్ టోర్సో పోర్షన్ కి ఎటాచ్ చేద్దాం. ఎటాచ్ చేయటానికి ముందు ఈ స్కర్ట్ పీస్ టాప్ ని గేదరింగ్ పెట్టుకోవాలి. రెండు స్కర్ట్ పీసెస్ ని కుట్టు మిషన్ దగ్గరకు తీసుకువెళ్లాం. గేదరింగ్ కి మనకి ఉషా జనోమ్ గేదరింగ్ ఫూట్ కావాలి. సాధారణ ప్రెస్సర్ ఫూట్ ని తీసేసి దాని స్థానంలో గేదరింగ్ ఫూట్ ని బిగించుకోవాలి. మెషిన్ ని బారు కుట్టుకి సెట్ చేసుకోవాలి, స్టిచ్ లెంగ్త్ ని 4 కి సెట్ చేసుకోండి. గేదరింగ్ కి త్రెడ్ టెన్షన్ ని మేక్సిమమ్ కి సెట్ చేసుకోవాలి, దీనికి 9 లో పెట్టుకోవాలి. ప్రెస్సర్ ఫూట్ కింద ఫ్యాబ్రిక్ ని అలైన్ చేసుకుని, స్టార్ట్ ప్రెస్ చేసి, అదెలా మ్యాజిక్ చేస్తుందో చూడండి. మెషిన్ చక్కని గేదర్స్ ని క్రియేట్ చేస్తుంది. చివరి వరకు గేదర్స్ ని క్రియేట్ చేసుకోవాలి. అది అయ్యాక దారాన్ని కట్ చేసుకోండి. ఇప్పుడు మనం స్కర్ట్ ఇంకో పీస్ కి కూడా గేదరింగ్ ప్రకియని రిపీట్ చేసుకోవాలి. ఇదిగో గేదర్స్ ఈ విధంగా ఉండాలి. అందంగా ఉన్నాయికదా!























## స్టెప్ 7 : అప్పర్ టోర్సోకి స్కర్ట్ పీసెస్ ని ఎటాచ్ చేయటం.

ఇప్పుడు మనం గేదర్డ్ ఫ్యాబ్రిక్ ని డ్రెస్ అప్పర్ పోర్షన్ కి ఎటాచ్ చేద్దాం. ఒక ఫ్యాబ్రిక్ పీస్ ని తీసుకుని దాన్ని టాప్ పీస్ బాటమ్ ఎడ్జ్ తో అలైన్ చేసుకోవాలి, రైట్ సైడ్ ఫేసింగ్ రైట్ సైడే ఉండాలి. దీన్ని ఇక్కడ పెట్టండి. ఇంకో చివరి వరకు పిన్నులు పెట్టుకోవాలి. ఫ్యాబ్రిక్ రెండు ముక్కలు సరిగ్గా అలైన్ అయ్యేలా చూసుకోవాలి. ఒకవైపు పూర్తి చేసిన తర్వాత, ఫ్యాబ్రిక్ ని ఓపెన్ చేసి డ్రెస్ వెనుక వైపు ఇంకో స్కర్ట్ పోర్షన్ ని పిన్ చేసుకోవాలి. రైట్ సైడ్ ఫేసింగ్ రైట్ వచ్చేలా పెట్టి పిన్ పెట్టుకోవాలి. ఇప్పుడు ఇది కుట్టటానికి సిద్ధంగా ఉంది. మనం ఇందాకే ఫూట్ ని మార్చి మళ్ళీ సాధారణ ఫూట్ పెట్టుకున్నాం కాబట్టి మెషిన్ ని బారు కుట్టుకి సెట్ చేసుకోండి. ఫ్యాబ్రిక్ ని ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టి అలైన్ చేసుకోండి. ఇక కుట్టటం మొదలుపెట్టండి. కుట్టేటప్పుడు రెండు ఫ్యాబ్రిక్స్ సరిగ్గా అలైన్ అయ్యేలా చూసుకోవాలి. చివరి వరకు కుట్టాక, దారాన్ని కట్ చేసుకోవాలి. ఇదే విధంగా మనం ఇంకోవైపుకి కూడా చేసుకోవాలి. ఫ్యాబ్రిక్ ని అలైన్ చేసుకుని కుట్టాలి. దారాన్ని కట్ చేసుకోండి. ఇప్పుడు ఇక్కడ చూస్తున్నట్టుగా మన టాప్ టోర్సో పోర్షన్ బాటమ్ కి ఎటాచ్ అయిపోయింది. ఇదిగో కుట్లు ఈ విధంగా ఉండాలి.





















## స్టెప్ 8: స్లీవ్స్, బాటమ్ ఇంకా జిప్పర్ తో సైడ్స్ ని పూర్తి చేయటం

లేస్ తో మనం దీన్ని అలంకరిద్దాం. మొత్తం స్లీవ్ పొడవుని కొలుకుని, అంత లేస్ ని కట్ చేసుకోవాలి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా లేస్ ని స్లీవ్ కి పిన్ చేసుకోవాలి. ఇదే విధంగా రెండో స్లీవ్ కి కూడా రిపీట్ చేసుకోవాలి. కావాల్సినంత లేస్ తీసుకుని, పిన్ చేసుకోవాలి.

ఇప్పుడు సైడ్ ఆమ్ విషయానికొద్దాం. స్లీవ్స్ ని రైట్ సైడ్ రైట్ సైడ్ వచ్చేలాగా ఆమ్ హోల్స్ కి మ్యాచ్ చేసుకోవాలి. ఆమ్ హోల్ కి పిన్ పెట్టుకోవాలి. ఇప్పుడు కిందికి వచ్చి వేయిస్ట్ లైన్ ని మ్యాచ్ చేసుకుని, కదలకుండా పిన్నులుపెట్టుకోవాలి. తర్వాత సైడ్ సీమ్ ని మ్యాచ్ చేసుకుని, డ్రెస్ బాటమ్ వరకు పిన్నులు పెట్టుకోవాలి. ఒకవైపు పిన్నులు పెట్టటం పూర్తవ్వగానే ఇలాగే రెండోవైపుకి రిపీట్ చేసుకోవాలి.

ఎలాగైతేనేం ఇటుపక్క మనం జిప్పర్ ని ఎటాచ్ చేస్తాం. ఇందుకు మనం 8” కన్సీల్డ్ జిప్పర్ని ఉపయోగిస్తాం. ఆమ్ హోల్ నుంచి 1 ½” కొలిచి చాక్ పీస్ తో ఒక మార్క్ పెట్టుకోవాలి. ఈ పాయింట్ జిప్పర్ స్టార్ట్ పాయింట్ అవుతుంది. ఇప్పుడు జిప్పర్ కి ఇంకో చివరి మీద జిప్పర్ చివర్న 1” ముందు ఒక మార్క్ పెట్టుకోవాలి. చాక్ పీస్ తో ఈ పాయింట్ ని మార్క్ చేసుకోవాలి. ఇది మన ఓపెనింగ్ అవుతుంది. ఇక జిప్ ని పిన్ చేసుకుందాం.




జిప్ రైట్ ని డ్రెస్ ఫ్యాబ్రిక్ రైట్ సైడ్ మీద పెట్టుకోవాలి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా జిప్ ఒక సైడ్ ని బాటమ్ ఫ్యాబ్రిక్ కి పిన్ చేసుకోవాలి. జిప్ ఇంకో వైపు ని డ్రెస్ టాప్ పీస్ కి పిన్ చేసుకోవాలి, రైట్ సైడ్ ఫేసింగ్ రైట్ లో ఉండాలి. జిప్ ఓపెన్ చేయండి. పిన్నులు పెట్టిన జిప్ ఈ విధంగా ఉండాలి.




ఇక కుట్టటం మొదలుపెడదాం.




ముందు లేస్ ని కుట్టుకుందాం, దానికి మనం లేస్ కి మ్యాచ్ అయ్యే దారం రంగుని మార్చుకోవాలి. అలాగే సాధారణ ప్రెస్సర్ ఫూట్ తీసేసి, దానికి బదులు పైపింగ్ ఫూట్ ని బిగించుకోవాలి. అది అయ్యాక, ప్రెస్సర్ ఫూట్ కింద ఫ్యాబ్రిక్ ని పెట్టి అలైన్ చేసుకుని, కుట్టటం మొదలుపెట్టండి. లేస్ ఒక చివర నుండి ఇంకో చివరి వరకు కుట్టాలి. కుట్టు చక్కగా రావాలంటే మెషిన్ ని స్లో స్పీడ్ లో పెట్టుకోవాలి. కుట్టటం అయ్యాక, దారాన్ని కట్ చేసి, ఇదే విధంగా లేస్ ఇంకోవైపుకి దీన్ని రిపీట్ చేసుకోవాలి.




స్లీవ్స్ రెండు చివర్లని జాయిన్ చేసుకోవాలి, అందుకోసం లేస్ అంచు మీద ఉన్న కొన్ని ముత్యాలను తొలగించుకోవాలి. అలా చేస్తే స్లీవ్ సీమ్ లెస్ గా కుట్టటానికి వీలవుతుంది. ప్రెస్సర్ ఫూట్ ని తీసి రెగ్యులర్ ప్రెస్సర్ ఫూట్ ని పెట్టుకోవాలి. స్లీవ్ రెండు పక్కలని జాయిన్ చేసుకోవాలి, రైట్ సైడ్ ఫేసింగ్ రైట్ లో ఉండేలా ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టుకోవాలి. కుట్టటం మొదలుపెట్టండి. మొదట్లో కొన్ని రివర్స్ కుట్లు వేసుకోవాలి. స్లీవ్ దగ్గర్నుంచి డ్రెస్ బాటమ్ వరకు కుట్టుకోవాలి. ఆమ్ హోల్ దగ్గర, గేదర్స్ దగ్గర నెమ్మదిగా కుడుతూ, ఫ్రంట్ ఇంకా బ్యాక్ పీసెస్ కలిపి సరిగ్గా అలైన్ అయ్యాయా అని చూసుకోవాలి. కుట్టటం అయ్యాక దారాన్ని కట్ చేసుకోండి. సైడ్ సీమ్ ఈవిధంగా ఉండాలి. ఇప్పుడు డ్రెస్ కి ఇంకోవైపు కుడదాం.






డ్రెస్ బాటమ్ నుంచి మొదలుపెట్టి పై వరకు కుట్టుకోవాలి. మీరు జిప్పర్ మార్క్ చేసుకోగానే ఆపి కొన్ని రివర్స్ కుట్లు వేసుకోవాలి. వేసాక దారాన్ని కట్ చేసుకోండి. ఇప్పుడు మళ్ళీ ఇంకో మార్క్ దగ్గర కుట్టటం మొదలుపెట్టి స్లీవ్స్ చివరి వరకు కుట్టుకోవాలి. అయ్యాక దారాన్ని కట్ చేసుకోవాలి.




తర్వాత ఇక జిప్పర్ ని కుట్టాలి. సాధారణ ప్రెస్సర్ ఫూట్ ని తొలగించి జిప్పర్ ఫూట్ ని బిగించుకోవాలి. ఫూట్ కుడి అంచుతో ఫ్యాబ్రిక్ ని అలైన్ చేసుకోవాలి, కాబట్టి దాని ప్రకారం ఫూట్ ని ఎటాచ్ చేసుకోవాలి. ఫ్యాబ్రిక్ ని ఫూట్ కింద పెట్టి కుట్టటం మొదలుపెట్టాలి. కుట్టే సమయంలోనే పిన్నులను తీసేసుకోవాలి. జిప్పర్ చివరికి చేరుకోగానే, ఆపి, దారాన్ని కట్ చేసుకోవాలి. జిప్ ఓపెన్ చేసి, ఇంకోవైపు కుట్టటం మొదలుపెట్టాలి. ప్రెస్సర్ ఫూట్ కింద ఫ్యాబ్రిక్ ని పెట్టి అలైన్ చేసుకుని కుట్టటం మొదలుపెట్టాలి. చివరి వర్కూ కుట్టాలి. మన జిప్ మొదటి సెట్ కుట్లు వేయటం పూర్తైంది. ఇప్పుడు జిప్ పళ్ళ దగ్గర కుట్లవేయాలి. ఫూట్ కింద పెట్టి జిప్ ని అలైన్ చేసుకుని కుట్టటం మొదలుపెట్టాలి. పళ్లకి వీలైనంత దగ్గరగా కుట్టాలి. కుట్టేటప్పుడు స్టడీగా కుట్టాలి, మీకుట్లు స్ట్రయిట్ గా ఉండాలి. కుట్టటం అయ్యాక, దారాన్ని కట్ చేసి, ఇదే విధంగా ఇంకోవైపు కుట్టాలి. కుట్టిన తర్వాత జిప్ ఈవిధంగా ఉంటుంది.











ఇక్కడ చివరగా జిప్ విత్ కి అడ్డంగా కుట్టటంతో జిప్ టాప్ లాక్ అవుతుంది. మళ్ళీ రెగ్యులర్ ప్రెస్సర్ ఫూట్ ని బిగించుకోవాలి. ప్రెస్సర్ ఫూట్ కింద ఫ్యాబ్రిక్ ని పెట్టి, అడ్డంగా కుట్టాలి. కుట్టిన తర్వాత మీ కుట్లు ఇలా ఉండాలి.

ఎంపైర్ డ్రెస్ ని తిరగతిప్పుకోండి,ఇప్పుడు మనం బాటమ్ హెమ్ మీద పని చేస్తాం. ఇక్కడ చూపిస్తున్నట్టుగా దాన్ని ½" చొప్పున రెండుసార్లు మడుచుకోవాలి. ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టి మడతని సరిచేసుకుని కుట్టటం మొదలుపెట్టండి. బాటమ్ హెమ్ అంతా కుట్టాలి. కుట్లు చక్కగా రావటానికి బాటమ్ ని మడుచుకుంటూ ఉండాలి. కుట్టటం అయ్యాక దారాన్ని కట్ చేసుకోండి.






అలాగే లేస్ చక్కగా డ్రెస్ బాటమ్ కి అమరుతుంది. ఇప్పుడు మనం రెగ్యులర్ ప్రెస్సర్ ఫూట్ ని తీసేసి మళ్ళీ పైపింగ్ ఫూట్ ని బిగించుకోవాలి. డ్రెస్ బాటమ్ కి లేస్ పెట్టి కుట్టటం మొదలుపెట్టాలి. చివర్న ఓపెన్ ని అలాగే వదిలేయండి, దారాన్ని కట్ చేసి లేస్ ఇంకో అంచు వైపు కుట్టాలి. మొత్తం కుట్టాలి. మడత చివరి కొచ్చినప్పుడు చివర్లో ½" మడుచుకుని, ఇక్కడ చూపిస్తున్నట్టుగా దానిపైన ఓవర్ ల్యాప్ చేయాలి.  అవసరమైతే ముత్యాలను తీసేసుకోవాలి. ఓవర్ ల్యాప్ ని ప్రెస్సర్ ఫూట్ కింద పెట్టి కుట్టాలి. మూలల్లో పివోట్ పద్ధతిని ఉపయోగించుకోవాలి. ఇప్పుడు దారాన్ని కట్ చేసుకోండి, అయిపోయింది.






మనం నెక్ లైన్ ని, వెయిస్ట్ ని, స్లీవ్స్ ని, బాటమ్ హెమ్ ని, జిప్పర్ ని జాయిన్ చేయటం పూర్తి చేసాం.

ఇది సులభంగా ఉందికదా? మీ ఎంపైర్ డ్రెస్ ఇప్పుడు సిద్ధమైంది. మీ తరువాతి డేట్ కి ఏం వేసుకోవాలో మీకిప్పుడు తెలిసింది కదా! మీరు తర్వాత ఏం చూడాలనుకుంటో కింద మాకు కామెంట్‌లో చెప్పండి, అలాగే మర్చిపోకుండా మీ టైలర్ ఫ్రెండ్స్ కి ఈ వీడియో షేర్ చేయండి.

